

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం, 15 నవంబర్ 2022 పేజీలు : 08

# ఎంపీ వద్దిరాజు దాతృత్వం

## నిలువ నీడలేని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం, కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, బాధితులు

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 14, కెరటం న్యూస్**

ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి ఎంపీ(రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర కొండంత అండగా నిలిచారు. రెక్కల కష్టంతో బతుకు బండిని లాగిస్తూ పొట్ట పోసుకుంటున్న ఆ కుటుంబాన్ని విధి పగబట్టింది. అంతుచిక్కని వ్యాధితో ఇంటి పెద్దచ లేడబోయిన సలీం అకాల మరణం చెందడంతో దిక్కులేని వారై, నిలువ నీడలేక, చేతిలో చిల్లిగవ్వలేని ఆ కుటుంబాన్ని చేరదీశారు. కుటుంబ పోషణకు గాను సోమవారం ఆ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం చేసి తన దానగుణాన్ని మరోసారి చాటుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఆ గ్రామం సహా సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో సోమవారం జరిగిన ఈ వివరాల్లోకి వెళితే... కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామానికి చెందిన లేడబోయిన సలీం దుర్గ ఇద్దరు దంపతులకు ఆరేండ్ల కుమారుడు సాయి, నాలుగేండ్ల చిన్నారి దర్శిని ఉన్నారు. దినసరి కూలీలుగా బతుకు బండిని లాగిస్తూ జీవించే ఈ కుటుంబంలో అనుకోని ఆపద వచ్చింది. సలీంకు అంతు చిక్కని వ్యాధి సోకడంతో భార్య దుర్గ అయిన కాడికి పైసా పైసా తయారుచేసి పలు ఆస్పత్రుల్లో వైద్యులకు చూపించింది. ఖమ్మం నుండి హైదరాబాద్ వరకూ ఆస్పత్రుల చుట్టూ తిప్పింది. అయినా వ్యాధి నయం కాకపోవడంతో పాటు జబ్బు మరింత ముదిరిపోయి మంచానికే పరిమితమై సలీం(32) మృతిచెందాడు. అప్పటికే కనీసం ఉండటానికి ఇల్లుకూడా లేని ఆ కుటుంబం సలీం మరణంతో మరింతగా కుదేలైపోయింది. అప్పులు చేసి ఆస్పత్రులకు తీసుకెళ్లి తన భర్తను బతికించుకోవాలనే తపనతో అప్పులు కూడా చేసి చేతిలో చిల్లి గవ్వకూడా లేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఈక్రమంలో ఒకానొక దశలో సలీం దహనసంస్కారాలకు కూడా చేతిలో డబ్బుల్లేక దు:ఖపడుతున్న ఆ కుటుంబానికి తనికెళ్ల గ్రామస్తులు మానవత్వం చూపి కొంత డబ్బు తయారు చేసి చివరి మజిలీ కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ పరిస్థితుల్లో తన ఇద్దరు చిన్నారులను సాకేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దుర్గ కుటుంబ పరిస్థితిని సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ ద్వారా తెలుసుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దుర్గను, ఇద్దరు చిన్నారులను ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకున్నారు. కుటుంబ పరిస్థితులు అన్నీ దుర్గను అడిగి తెలుసుకున్నారు. అందుకు తనకు కనీసం ఇల్లుకూడా లేదనీ, పిల్లలను పెంచుకోవడం పెను భారంగా ఉందని దుర్గ కన్నీటి పర్యంతమై ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు రెండు చేతులు జోడించి మొరపెట్టింది. దీంతో చిన్నారులు, తల్లి కన్నీటిని చూసి చలించి పోయిన ఎంపీ వద్దిరాజు రూ.50వేల నగదును అందించారు. ఈ డబ్బులతో తాను కుటుంబ పోషణకు గాను కూరగాయల



వ్యాపారాన్ని చేసుకుంటానని దుర్గ ఎంపీకి వివరించింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ కుటుంబ పెద్ద లేదని ఆందోళన చెందవద్దనీ, పిల్లలను మంచిగా చూసుకుంటూ కూరగాయల వ్యాపారాన్ని చేసుకోవాలని ఆశీర్వదించారు. భర్త చనిపోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న నిరుపేద మహిళ దుర్గ కుటుంబానికి ఎంపీ వద్దిరాజు చూపిన దాతృత్వానికి ఆ కుటుంబంతో పాటు, తనికెళ్ల గ్రామస్తులు, గ్రామపెద్దలు తమ కృతజ్ఞతలు తెలిపారు. దిక్కులేని కుటుంబానికి దేవుడిలా అండగా నిలిచారని

### ఎంపీని కీర్తించారు. యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ...

మాజీ ప్రధాని, చాచా నెహ్రూ పుట్టినరోజున జరుపుకునే జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తనికెళ్లలోని పలువురు యువకులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన సొంత డబ్బుతో క్రికెట్ కిట్లు కొనుగోలు చేసి యువతకు అందజేశారు. ఈ సందర్భంగా తనికెళ్ల గ్రామ యువకులు ఎంపీ వద్దిరాజుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎప్పుడూ ముందుంటారన్నారు.

**ఖమ్మం, కెరటం న్యూస్**

ఇటీవల

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చింతల